17వ సూర్య వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 25 ఫిబ్రవరి 2024
పేజీలు : 8

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ 1వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యా ర్థిని విద్యార్థులు 01.06.2017 నుండి 31. 05.2018. మద్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మిగతా 2లో

## ఎస్‌డిఎఫ్ నిధులు తిరిగి మున్సిపల్ కార్పొరేషన్లకు అప్పగించాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా పాలన అంటే
- అభివృద్ధిని అడ్డుకోవడమేనా..?గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రద్దు చేయడమైనా...?
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను నిలుపుదల చేయడం ఎంతవరకు సమంజసం
- తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 24): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంజూరు చేసిన ఎస్ డీ ఎఫ్ నిధులు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు 50 కోట్లు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు 50 కోట్లు జల్పల్లి మునిసిపాలిటీకి 25 కోట్లు తుక్కుగూడ మునిసిపాలిటీకి 25 కోట్లు ఇట్టి నిధులను తిరిగి మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీలకు అందించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజల కోసమే పని చేసే ప్రభుత్వమైతే నియోజకవర్గానికి నిధులు అడ్డుకోవద్దని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజా పాలన అంటే.. అభివృద్ధిని అడ్డుకోవడమేనా...? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులను రద్దు చేయడమేనా..? కార్పొరేషన్ల అభివృద్ధి కోసం ఎస్ డి ఎఫ్ ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుదల చేయడం ఎంతవరకు సమంజసమని సబితారెడ్డి మండిపడారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ల అభివృద్ధి కొరకు 122 కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవద్దని సబితా ఇంద్రారెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, డి ఈ గోపీనాథ్, మేనేజర్ వెంకటరెడ్డి, కార్పొరేషన్ సిబ్బంది, కార్పొరేషన్ 20 మంది కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## కంకర పరిచారు డాంబరు మరిచారు...!

### జనానికి తప్పని తిప్పలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24): మహేశ్వరం మండలానికి తుమ్మలూర్ నుండి రావలంటే ప్రజలు నానా ఇబ్బందుల పడుతున్నారు. మండల కేంద్రానికి, సబ్ రిజిస్టార్ ఆఫిసుకు ప్రతి నిత్యం ఎంతో మంది వచ్చిపోతుంటారు. శ్రీశైలం హైవే నుండి దాదాపు కిలో మీటర్‌కు పైగా తారు రోడ్డు తొలగించి కంకర పరచగా ఇప్పుడు చేతులేత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాహనదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

## విద్యార్థి లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ కీలకం

- ఈ దశలో ఇష్టపడి కష్టపడి క్రమశిక్షణతో ముందుకు సాగాలి
- తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్










వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః విద్యార్థి లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ కీలకమని, ఈ దశలో ఇష్టపడి కష్టపడి క్రమశిక్షణ తో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరగలరని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం నాడు వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో సీనియర్ విద్యార్థులకు,జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు (ఫేర్ వెల్ పార్టీ) కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు భవిష్యత్తు లో ఏ స్థాయికి ఎదిగిన తమ తల్లిదండ్రు లను, విద్యాబుద్దులు చెప్పిన అధ్యాపకులను మరువరాదని ఉద్బోధించారు. ఇరువది మూడు సంవత్సరాలుగా వికారాబాద్ ప్రాంతంలో వికాస్ కళాశాల సేవయే పరమావధిగా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూని యర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన లక్ష్యం చేరాలంటే ప్రమాణాలతో కూడిన విద్య అవసరమని,సగటు చదువులు సరిపోవని అన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థితికి చేరా లని కోరారు. మన లక్ష్య సాధనకు మన సమస్యలు ఏవి అడ్డంకులు గా భావించరాదని అన్నారు.ప్రతి ఒక్కరిలో ఏదో ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సాదన చెస్తే మనం ఉన్నత స్థానానికి చేరవచ్చు అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, రాంచందర్, రాములు, చిన్నికృష్ణ, సురేశ్, కృష్ణ, కళావతి, శివనాయ క్, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాం

▶▶ ఎల్బీ స్టేడియంలో ప్రారంభమైన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ▶▶ 70 ఏళ్ల తర్వాత బంజారా క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా ప్రారంభం ▶▶ సేవాలాల్ మహారాజ్ క్లబ్ పేరుతో 33 జిల్లాల్లో క్రీడలు నిర్వహిస్తున్నాం

▶▶ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతల

▶▶ మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు సభావత్ రాములు నాయక్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని పురస్కరించుకొని ఎల్బీ స్టేడియంలో సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ -024 ను మాజీ ఎమ్మెల్సీ ,టీపీసీసీ ఉపాధ్యక్షులు, టిఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ రాములు నాయక్ శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. బంజారా జాతిలోని క్రీడాకారులను మరింత నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు మూడు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. సేవాలాల్ మహారాజ్ క్లబ్ పేరుతో రాష్ట్రంలోని 33 జిల్లాలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ ,వెయిట్ లిఫ్టింగ్ ,కుస్తీ పోటీలలో బంజారా యువకులను తీర్చిదిద్దుతామని అన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని 24 ,25 ,26 తేదీలలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముగింపు వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేస్తారని వెల్లడించారు. ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, రన్నర్ కు 50 వేల రూపాయలు అందజేయనున్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్, ఇబ్రహీంపట్నం జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ ను జరిపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 జట్లు ఈ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. బంజారా యువకులకు నిరంతరం క్రీడలలో తాము శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. సేవాలాల్ జయంతికి నిధులను రూ 2 కోట్లకు పెంచి అధికారికంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. 70 సంవత్సరాల తర్వాత తాము బంజారా యువకులకు ప్రత్యేకంగా క్రీడా పోటీలను ప్రస్తుతం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. క్రీడల ప్రారంభానికి విచ్చేస్తున్న అతిథులను మహిళల కోలాటం, గిరిజన డప్పు వాయిద్యాలతో ఆహ్వానించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సీనియర్ సైంటిస్ట్ వెంకట్ నాయక్, ఇన్స్పెక్టర్ కాశీరాం నాయక్, సి టి ఓ భీమ్లాల్ నాయక్, ఆల్ ఇండియా ఎస్టి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీమన్నారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించండి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): యాచారం మండలంలోని భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ యాచారం తహసిల్దార్ అయ్యప్పను కోరారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాచారం తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సమస్యల పైన.. అసైన్మెంట్ భూములు. గైరను . సీలింగ్ భూములను పట్టకాలంలో ఎక్కించాలని కోరారు. ధరణి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను సమీక్షించారు. తాసిల్దార్ స్పందించి రైతులకు న్యాయం జరిగే లా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయనకు శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో డేరంగుల పాండు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సి/టిఆర్టిలో ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ పోస్టులను ప్రకటించాలి

## మంత్రి జూపల్లికి వినతి పత్రం అందజేసిన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే మెగా డిఎస్సి/ టిఆర్టి లో ఖాళీగా ఉనన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించాలని తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ ప్రతినిదులు కోరారు. ఈ మేరకు మంత్రి జూపల్లిని కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ అండ్ బిఎఫ్ఎ, ఎంఎఫ్ఎ కోర్సులను పూర్తి చేసిన అభ్యర్థులు రాష్ట్రంలో దాదాపు లక్షకు పైగా ఉన్నారని, తమకు ప్రభుత్వం నుండి గాని, ప్రైవేట్ రంగాలలో కానీ ఉపాధి లేక కళను నలుగురికి పంచే అవకాశం లేక రోడ్డున పడ్డామని ఈ సందర్భంగా వారు మంత్రికి వివరించారు. కళను నమ్ముకున్న అభ్యర్థుల జీవితాలుఅత్యంత ప్రమాదకర స్థితిలో కొనసాగుతున్నాయని, గత 30 సంవత్సరాలనుండి డిఎస్సిలో డ్రాయింగ్ పోస్టుల ఊసే లేదని వారు వాపోయారు. నిరుద్యోగ అభ్యర్థులపై ప్రభుత్వం దయచూపి ప్రభుత్వం నిర్వహించే మెగా డిఎస్సి/టిఆర్టి లో డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను ప్రకటించి కళారంగానికి ఊపిరి పోస్తు, కళను నమ్ముకున్న నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలలో వెలుగులు నింపాలని ఈ సందర్భంగా వారు మంత్రికి అందజేసిన వినతి పత్రం లో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నె రాజన్ చంద్ర, వర్కింగ్ ప్రసిడెంట్స్ యం. అశోక్కుమార్, యం. రాజుయాదవ్, ఉపాధ్యక్షులు షాహెదాబేగం, బి. రాజశ్రీ, కె. అనిల్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఎండి వాహెద్ అలీ, స్టేట్ ట్రెజరర్ ఎన్. నందిని, స్టేట్ అసోసియేషన్ ప్రసిడెంట్స్ హరి, కె. సంజీవ్, రామస్వామి, స్టేట్ జాయింట్ సెక్రటరీలు చిన్న నర్సింహ్మలు, సాయి చంద్, ఆర్.లవకుమార్, మహిళా కార్యదర్శులు యండి రఫీనజీమా, ఎ. స్వాతి, మాధవి, అన్నపూర్ణ, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

***మొదటిపేజీ తరువాయి...*** దరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్-10 వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పొందగలరు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను మార్చి 12 లోపు ధ్రువపత్రములతో సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# కంకర పరిచారు డాంబరు మరిచారు...!

***మొదటిపేజీ తరువాయి...*** రోడ్డు పై కంకర పోసి వదిలేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదురుకోవాల్సివస్తుంది. ఎన్నికలు జరిగి మూడు నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారికాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మార్గం గుండా కందుకూర్, కడ్తాల్, అమన్‌గల్లు తలకొండ పల్లి మండలల నుండి ప్రజలు పలు రకాల వాహనలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డు పై ద్విచక్ర వాహనదారులు వెళ్ళాలంటే అక్కడ వెలువడుతున్న దూమ్ము దూళి లేచి అనారోగ్య బారిన పడుతున్నామని ,కంకర పోయడంతో ఇబ్బందిగా మారడంతో పాటు, వాహనాలు పట్టుతప్పి క్రింద పడిపోతూ గాయాల పాలవుతున్నారు. ఈ మార్గం గుండా వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు .ఈ విషయం పై సంబందిత అధికారులు కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో లాడియా డైమండ్ స్టోర్‌ను ప్రారంభించిన మంజుల ఘట్టమనేని



## ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీతో ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తనకు ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ అంటే తనకు ఎంతో ఇష్టమని స్వచ్ఛమైన డైమండ్లకు ఏ మాత్రం తీసిపోకుండా తక్కువ డబ్బులతో ఎక్కువ జ్యువెలరీని తీసుకోవచ్చని సినీ హీరో మహేష్బాబు సోదరి, నటి మంజుల ఘట్టమనేని అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లో లాడియా పేరుతో నూతనంగా ఏర్పాటు చేసినా లార్జెస్ట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్ స్టోర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ తనకు డైమండ్ జ్యువెలరీ అంటే ఎంతో ఇష్టమైనప్పటికీ వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉండేదని కానీ ల్యాబ్గ్రోన్ డైమండ్ వల్ల ఎక్కువ రకాలను తీసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. ఒక డైమండ్ తయారు కావాలంటే సహజవనరులను ఎంతో పాడు చేయాల్సి ఉంటుందని అలా కాకుండా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఇలాంటి డైమండ్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె అన్నారు. హైదరాబాద్లో ఇంత పెద్ద స్థాయిలో స్టోర్ ఏర్పాటు కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ డైమండ్ రంగంలో ఒక కొత్త రెవల్యూషన్ తీసుకొచ్చింది ల్యాబ్ గ్రోన్ జ్యువెలరీ అని అన్నారు. ప్రకృఎతికి హానీ చేయకుండా ల్యాబ్లో మనకు నచ్చినవిధంగా దీన్ని తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. దీని వల్ల పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, అఖిల్, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి విన్నవించుకున్న కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. శనివారం కార్పోరేటర్ మర్యాద పూర్వకంగా కలిసిన కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటించి దశల వారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రామచారి, గౌరవాధ్యక్షులు వెంకటేష్, సలహాదారులు బిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభోగం.. శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర్ల కళ్యాణోత్సవం

- దస్తగిరిపేట్‌లో ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం
- శోభాయామానంగా పల్లకిసేవ, భారీగా తరలివచ్చిన భక్తులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): తాండూరు మండలం అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్లో వెలసిన శ్రీ శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్వామి వార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి ప్రారంభమైన దేవాలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆలయ దర్మకర్తలు, అర్చకులు వెంకటచార్ శుక్రవార్, రాఘవాచార్ శుక్రవార్, పురందరాచార్ శుక్రవార్, సుదీర్ పంతులు, అశోక్ గౌతం, మాజీ ఎంఈఓ దత్తాత్రేయ రావుల ఆధ్వర్యంలో స్వామి వార్ల కళ్యాణోత్సం జరిపించారు. వధూ వరుల తరుపున రాఘవేంద్రచార్ శుక్రవార్, నిర్మలా దంపతులతో పాటు గంగిశెట్టి అనురాధ, శ్రీనివాస్ దంపతులు కూర్చుని



కళ్యాణోత్సవాన్ని కమణీయంగా కొనసాగించారు. వేద మంత్రోచ్చరణ మద్య స్వామి వారు మాంగల్య ధారణ చేయడం రమణీయతను తలపించింది. అనంతరం స్వామి వార్లను పల్లకిలో ఊరేగిస్తూ రథోత్సవ వేడుకలను నిర్వహించారు. రథోత్సవంలో స్వామి వారి పల్లకిని 300 మీటర్ల వరకు లాగారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య, తాండూరు సీఐ సంతోష్ కుమార్, వ్యాపారులు గుముడాల సుధాకర్, గిట్టిల సుబ్బారావు, భగవాన్ దాస్, పూసల రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కోట్రిక కిరణ్, ఆకుల శ్రీకాంత్, నూనే నర్సింలు, అంతారం మాజీ సర్పంచులు ఎత్తరి రాములు, వడ్డె శేఖర్, ఎంపీటీసీ శాంతు, పుల్లా ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి నర్సింలు, బీజేపీ నాయకులు శ్రీనివాస్, బోయిని అంబ్రేష్, జగదీష్ గౌడ్, నరేష్, గ్రామ పెద్దలు, యువకులు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి
# గిరి ప్రదక్షిణ చేయడం శుభకరం



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): పవిత్ర పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి చుట్టూ గిరి ప్రదక్షణ చేయడం శుభకరం కలుగుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు.

# ఆధునిక ఆలోచనలతో
## వ్యాపారం కొనసాగించాలి

- పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): ఆధునిక ఆలోచనలతో పరిగెడుతున్న ప్రపంచంతో పోటీ పడుతూ వ్యాపారం కొనసాగించాలని పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం 3వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆటం ఎంటర్ప్రైజెస్ ఎల్ఈడి, లైట్స్ స్టోర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి విచ్చేసి, స్థానిక కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి తో కలిసి స్టోర్ ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 3డివిజన్ మహిళా అధ్యక్షురాలు రూప, శ్రీనాథ్ రెడ్డి, పద్మారెడి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా పాండు బాధ్యతల స్వీకరణ



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం



ఎంపిడిఓ పాండు

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో పాండు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం నూతన ఎంపీడీవోగా పాండు శుక్రవారం సాయంత్రం పట్టాహాసంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో ఉమాదేవి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో ఎంపీడీవో గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయకుండా సమర్థవంతంగా అమలు చేస్తానని అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందేలా చూస్తానని తెలిపారు. విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం ఎంపీడీవో పాండు ను ఏపీవో రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీ అశోక్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు మురళి, కృష్ణ కుమార్, తిరుమలయ్య, వెంకటేష్ చంద్రయ్య పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ రావుని సన్మానించిన కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్



కమిషనర్ త్రిలేశ్వర్ రావుని సన్మానించిన కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా 5 వ డివిజన్ కార్పొరేటర్ స్వాతి కృష్ణ గౌడ్, డివిజన్ వాసులతో కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ ను షాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధి లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ బిఆర్ ఎస్ నాయకుడు యాసారం మహేష్, 5వ డివిజన్ నాయకులు బద్దం అంజి రెడ్డి, పీసర్ల సత్తి రెడ్డి, దుబ్బాక ఆంజనేయులు గౌడ్, మునుకుంట్ల నరేష్ గౌడ్, నాని ,శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల
# వాల్ పోస్టర్ విడుదల



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): చౌడాపూర్ మండలంలోని మందిపల్ గ్రామంలో మహా శివరాత్రి పండుగను పురష్కరించుకుని తేదీ 07-03-2024 నుంచి 09-03-2024 వరకు మందిపల్ గ్రామంలో నిర్వహించే శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. నిర్వాహకులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యేని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్, మఠం రాజశేఖర్. శివకుమార్. బుచ్చయ్య. యాదయ్య. పుల్లప. శివదర్శన్ గ్రామస్థులు,నాయకులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శలో
# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవీన ఆదర్శ పాఠశాలలో స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. శనివారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్‌లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా తలహా, అదనపు కలెక్టర్‌గా అభిషేక్, డీఈవోగా నీరజ్, ఎంఈవోగా ముదస్సిర్, కరస్పాండెంట్‌గా ఆలియా, ఫౌండర్‌గా యు. శివప్రసాద్, చైర్మన్‌గా శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్‌గా రాకేశ్, ప్రిన్సిపాల్‌గా రాజు, ఉపాధ్యాయులుగా ఫరాసత్, రామ్‌చరణ్, సమీనా, వెంకటేశ్, శివశంకర్, శ్రీహరి, సునీల్, జస్వంత్, కె. చందన, ఆమాన్, శివకుమార్, పీఈటీలుగా శివ కేశవ, ప్రకాశ్, అజయ్‌తో పాటు 30 మంది విద్యార్థులు స్వయం పరిపాలనలో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి. వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ. నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రతిభ
# కనబరిచిన సుదిక్ష విద్యార్థులు




ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): ఎయిమ్స్ ఒలంపియాడ్ అకాడమీ అధ్వర్యంలో ఈ నెల 2వ తేదీన జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో పరిగి పట్టణంలోని సుధిక్ష పాఠశాల కు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. జోనల్ లెవల్‌లో నలుగురు, రాష్ట్రస్థాయిలో 25 విద్యార్థులు ర్యాంకులు సాధించారు. శనివారం పాఠశాల డైరెక్టర్ వీరేశం, ప్రిన్సిపల్ పరిమళ పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్స్ అందజేశారు.




విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ వీరెష్, ప్రిన్సిపల్ పరిమళ

# దేవాధిదేవుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



## చీకటి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కేఎల్ఆర్

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) దేవాధిదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి దయ మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం పులి మామిడి గ్రామంలో స్వయంభు చీకటి శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కళ్యాణోత్సవానికి అతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై స్వామి వారి కృప ఉండాలని కోరు కున్నారు. త్వరలోనే మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నిక ల్లోనూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని భగవంతుడిని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏనుగు జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సభావత్ కృష్ణా నాయక్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, రాణ ప్రతాపరెడ్డి, బుక్క పాండు రంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పాండు రంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, సరికొండ మల్లేష్, కాకి ఈశ్వర్,వెంకట్రామ్ రెడ్డి,బొక్క భూపాల్ రెడ్డి, మూల హన్మంత్ రెడ్డి, రాజమ్మ, సరికొండ పాండు, మాజీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగా రెడ్డి, ఎగిడి జగదీశ్, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, మదన్ పాల్ రెడ్డి, అండెకర్ జగదీష్, కత్తుల వెంకటేష్, వరికుప్పల బాబు, మొహ్మద్ అఖిల్ అహ్మద్ ఎండి. రహీమ్, ఓర్సు వెంకటేష్, వత్తుల నారాయణ, పాపగళ్ల రవీందర్, గంగవరం మల్లయ్య, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సంఘం మహేందర్, వెంకటరమణ, అనిల్, రాములు, గంగాధర్ రెడ్డి, బుక్క మహేందర్ రెడ్డి ,తిమ్మాగళ్ల మహేందర్ నరేందర్ రెడ్డి, యాదయ్య, నర్సింహా, నిరంజన్, పాండు, రాణా ప్రతాప్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ వత్తుల నారాయణ, వెంకట రాంరెడ్డి, శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రధాన ధ్యేయం

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 15 వ డివిజన్ హైదర్‌షాకోట్ పాత గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైన నీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అంశాలతో పాటు ఇతర రంగాలను సైతం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా తమకు తెలియజేస్తే సత్వర పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఉన్నతాధికారులను నేరుగా కలిసి పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : మండలంలో వివిధ గ్రామాలో నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ ఆయా నూతన గృహ కార్యక్రమాల్లో పాల్గోన్న ఆయన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాల్లో పాల్గోని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరన్నపల్లి గ్రామంలోని బుచ్చిబాబు నూతన గృహప్రవేశ కార్యక్రమం, తలకొండపల్లి మండల కేంద్రంలోని కటికెల మధు యాదవ్ నూతన గృహప్రవేశం, వెల్జాల్ గ్రామంలో గోద జంగయ్య యాదవ్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జయమ్మబోస్ వెంకటయ్య, నాగమణి లింగం గౌడ్, హైమావతి రమేష్, నాయకులు మల్లేష్ యాదవ్, శ్రీను, రాజు గుప్తా, శ్రీకాంత్ యాదవ్, పాండు, గిరి, మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో మహిళా కార్మికులకు అండగా ఉంటాం

### కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్‌లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న మహిళా కార్మికులకు అండగా ఉంటామని కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఈ మేరకు మహిళా కార్మికులకు కార్పొరేటర్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పని చేసే మహిళా కార్మికులకు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొన్నా తమకు తెలియజేయాలన్నారు. వాటిని కార్పోరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మహిళా కార్మికులు పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతారని, అందులో భాగంగా వారు వారి ఆరోగ్యాన్ని సైతం సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ని శనివారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మీనా ముత్యాలు, జ్యోతి మల్లేష్, లక్ష్మీనారాయణ, శ్వేతా కిరణ్‌కుమార్, పురుషోత్తం, కో అప్షన్ సభ్యురాలు అజీమున్నిసా జహంగీర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చుతూ ముందుకు సాగాలని వారు కొరారు.

## శ్రీవెంకటేశ్వర కాలనీలో శివాలయానికి భూమి పూజ భూమి పూజలో బిజెపి అందెలతోపాటు పలువురు నాయకులు



బాలా పూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 24): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ శ్రీవేంకటేశ్వర కాలనీ లో నూతనం గా నిర్మించిన శివాలయనీకి భూమి పూజ. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నాదర్గుల్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించుచున్న శివాల యం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహే శ్వరం నియోజ కవర్గం ఇన్చార్జి అందెల శ్రీరామ్ యాదవ్ తో పాటు పలు వురు నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక బిజెపి కార్యకర్తలు కాలనీవాసులు పలువురు నాయకులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ పేర్కొన్నారు. సమ్మె సందర్భంగా శనివారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ కు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ... మెస్ చార్జీలు జీతాలు సమయానికి క ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని అన్నారు. దానికి అనుగుణంగా ఈనెల 28న జరిగే కలెక్టర్ ఆఫీస్ లో ముట్టడి కార్యక్రమాన్ని మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. పేద కార్మికుల కడుపులు నింపడం కోసం నగలు తాకట్టు పెట్టి వండి పెడుతున్న కార్మికులకు జీతాలు బిల్లులు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో కార్మికులు ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నెల 5 తారీకు లోపు కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నెట్ చార్జీలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వంట పాత్రలు, గ్యాస్ సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలని, వంటసోడా ఏర్పాటు చేయాలని కార్మికులకు సంవత్సరానికి రెండుసార్లు యూనిఫామ్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కమిటీ సభ్యులు కళ్యాణ్, శ్రీనివాస్, లావణ్య, శోభ, అండాలు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- విద్యాభివృద్ధికి 10 లక్షల మంజూరు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః యాలాల్ మండల పరిధిలోని ఎన్కేపల్లి, అగ్గనూర్, చెన్నారం అక్కంపల్లి, జుంటుపల్లి, యాలాల, నాగసముందర్, రాస్నం గ్రామాలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం పంచాయతీలను పట్టించుకోలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ప్రతి పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం,నిరుపేదల కోసం ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలతో ఉచిత వైద్యం అతి త్వరలో చేవెళ్ల గడ్డపై ప్రియాంక గాంధీతో మరో రెండు గ్యారంటీలని అమలు చేస్తామని తెలిపారు విద్యారంగానికి 10 లక్షల మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు,యాలాల్ మండల పర్యటనలో భాగంగా అక్కంపల్లి,జుంటుపల్లి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మణనికై అక్కంపల్లి ప్రాథమిక పాఠశాల కు 6 లక్షలు జుంటుపల్లి ఉన్నత పాఠశాలకు 4 లక్షల రూపాయలు మంజూరు, జుంటుపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,పిఏసిఎస్ యాలాల చేర్మెన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,జిల్లా కోఆప్షన్ సంఘం అక్బర్ బాబా,కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్ గుప్తా,బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, సీనియర్ నాయకులు యాలాల పేరి రాజేందర్ రెడ్డి హన్మంత్ ముదిరాజ్,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భీమయ్య,అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప,ఉపరి వెంకటయ్య, గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

- సిఎస్ఐఆర్ ఆగ్రో గ్రూప్ కెమికల్ డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. గల్ల కరుణాకర్



సైంటియా సైన్స్ ఎక్స్పో -2024 ని తిలకిస్తున్న డాక్టర్. కరుణాకర్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీయాలని సి ఎస్ ఐ ఆర్ ఆగ్రో గ్రూప్ కెమికల్ డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. గల్ల కరుణాకర్ అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రవీంద్రభారతి స్కూల్ నందు సైంటియా సైన్స్ ఎక్స్పో -2024ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పాఠశాల ప్రిన్సిపల్ విజయ భానుతో కలిసి విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శను తిలకించి అభినందించారు. వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విజ్ఞానశాస్త్రం పట్ల అభిరుచి పెంపొందించేందుకు, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ప్రతిభ ను వెలికితీయాలని పలు సూచనలు చేశారు. ప్రకృతి గురించి తెలుసుకోవడమే 'సైన్స్' అని, సమాజం గురించి తెలుసుకోవడం 'సోషల్ సైన్స్' అని పేర్కొన్నారు. ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరుగాలని అభిప్రాయపడ్డారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాజ్ హుస్సేన్, అభిరామ్, సాన్వి, సంయుక్త తదితరులు పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః

మర్పల్లి మండలంలోని బుచనపల్లి గ్రామంలో డప్పు రాదమ్మ శనివారం మృతి చెందింది.. గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గారు రాదమ్మ అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా స్థానిక నాయకులు వెంకట్రామిరెడ్డి గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి ఎస్ కే ఆర్ పంపిన 5 వేల రూపాయలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో బిచ్చిరెడ్డి, బలవంత రెడ్డి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీల జాతరగా పేరుగాంచిన తెలంగాణ కుంభ మేళా, గిరిజనుల ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తో పాటుగా కాంగ్రెస్ నాయకులు శనివారం మేడారం అమ్మవార్లని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు భాస్కర్,పవన్ గౌడ్, మోహన్, కవిడె కుమార్, శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# పోలీస్‌లకు పట్టుబడ్డ కలప లారీ



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః అక్రమంగా కలప రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. శనివారం ఉదయం తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో మండల కేంద్రంలోని, ధారూర్ కోట్ పల్లి చౌరస్తా వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఒక లారీ తాండూర్ వైపు నుంచి ఎదురుగా వస్తున్నడంతో,ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఆ లారీలో కలప తరలిస్తున్నట్లు గుర్తించారు.ఆ కలప రవాణా చేయుటకు సరైన అనుమతులు పేపర్లు లేకపోవడంతో,కలప అక్రమ రవాణా చేస్తున్న ఆ వాహనాన్ని సీజ్ చేసి లారీ డ్రైవర్ అల్లాబక్ష తండ్రి కుర్షిద పటేల్, చించోలి మండల పరిధిలోని దస్తాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# నేటి నుంచి మల్లన్న-బీరప్ప జాతర

- స్వామివారి కళ్యాణం
- అందరూ ఆహ్వానితులే



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః పూడూరు మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో వెలసిన మల్లన్న- బీరప్ప స్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న ఆదివారం ఉదయం 9.30 మల్లన్న బోనాలు ఊరేగింపు 11:30 గంటలకు మల్లన్న కళ్యాణ్, 26న సోమవారం నాడు ఉదయం 8:30 గంటలకు బీరప్ప బోనాలు ఊరేగింపు 11:30 గంటలకు బీరప్ప కళ్యాణం 27 నాడు మంగళవారం బీరప్ప నాగవెల్లి కార్యక్రమం మధ్యాహ్నం 2.00 గంటలకు చుక్క బోనం కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శుభ కార్యానికి రావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక ఇస్తున్న రాకేశ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ హైదరాబాద్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలోగా పని చేస్తున్న కొడంగల్ పట్టణానికి చెందిన రాకేశ్ మెంగ్‌జీ ఈ నెల 29న స్థానిక రాఘవేంద్ర గార్డెన్‌లో తన సోదరుడు వెంకటేశ్ వివాహానికి రావాలని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించి వివాహాది కార్యక్రమానికి రావాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యను సన్మానించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25)ః పరిగి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య ను శనివారం పరిగి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్ మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ ను కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు.

# వైభవంగా చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### స్వామి వారి కళ్యాణంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు





కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి లక్ష్మి సహితంగా కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. వేద బ్రహ్మ పండితుల మంత్రోచ్ఛారణలతో భాజా భజంత్రీల మధ్య భక్తుల గోవింద నామస్మరణతో కళ్యాణ మహోత్సవాన్ని పూజారులు మొకరాల భాస్కర్ శర్మ, రాజశేఖర్ శర్మలు కన్నుల పండుగ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పరిసర గ్రామాల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవం తిలకించారు. అనంతరం భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సబితా రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అనే గౌని అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ దేవి పాండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సంధ్యా దామోదర్ గౌడ్, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, సురేష్, రాజమ్మ, ఇందిరా దేవేందర్, నాయకులు పొట్టి ఆనంద్, ప్రకాశ్ రెడ్డి బర్కం వెంకటేష్, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, రామకృష్ణ, వత్తుల వెంకటేష్, వెంకటేష్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు పాండు గౌడు, వెంకటరెడ్డి, మల్లయ్య, దామోదర్ గౌడ్ పాండురంగా రెడ్డి, నారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ కార్యాలయంపై బీజేఎంసీ చిహ్నాం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన నవీన్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంపై ట్రిబుల్ ఎక్స్ చిహ్నాం తొలగించడం పట్ల కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కార్పోరేషన్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ కార్యాలయంపై ట్రిబుల్ ఎక్స్ చిహ్నాం అసభ్యకరంగా ఉందని సూర్య దినపత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ మేరకు కార్పోరేషన్ అధికారులు స్పందించిన ట్రిబుల్ ఎక్స్ చిహ్నాన్ని తొలగించి బీజేఎంసీ చిహ్నాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలపై చిహ్నాలను ఏర్పాటు చేసేటప్పుడు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధుల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు.

# వరిపంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామ రైతు వేదికలో శనివారం వరి పంటపై రైతులకు సాగు విధానం, చీడపీడలు నివారణ చర్యలపై మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు వివరించడం జరిగినది. ముఖ్యంగా ఆసంగిలో మండలంలో 6000 ఎకరాల వరకు వరి పంట సాగు చేయడం జరిగినది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు రాత్రి చలి, ఉదయం ఉష్ణోగ్రత ఉండటం వలన వరి పంట కాండం తొలిచూ పురుగు గమనించడం జరిగిందని ఆయన యన తెలిపారు. అదేవిధంగా సల్ఫర్ నష్టము పంట పొలాలలో గమనించడం జరిగిందని, వరి పంటలో నీరు తీసివేయడం ఆరబెట ్టడం వారానికి రెండుసార్లు చేయాలి. వరి పంటలో ఎరువుల యజమాన్యం మూడు దఫాలుగా వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కాంప్లెక్స్ ఎరువులు 20 :20: 0 13 ఎరువులు వేయకూడదని, మొదటి దఫలో యూరియా, డిఎపి, పొటాష్ సమభాగాలుగా నాటిన పది రోజులలో వేయాలని సూచించారు. అదేవిధంగా కాండం తొలిచే పురుగుల నివారణకు కార్బోఫిరాన్, మంకాజెబ్, ఎకరాకు 150 గ్రాములు వేసుకోవాలని,కార్టప్రైడ్రోక్లోరైడ్ 75% ఎస్‌జీ 5కేజీలు ఎకరాకు వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆగ్రోమిన్ మల్టీ న్యూట్రియంట్ ఫర్టిలైజర్ 250 గ్రామస్ ఫర్ ఎకర్ ఏటీఎం వలన వీటిని నివారించుకోవాలని రైతులకు రాజు సూచించారు. అనంతరం రైతుల పంట పొలాలు పరిశీలించడం జరిగింది. రైతులు హరి మోహన్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస చారి, కృష్ణారెడ్డి, మిసాల ఆంజనేయులు, వెంకటేష్, పాండురంగారెడ్డి, పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా ఉపన్యాస పోటీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):ఐఐటి ఒలంపియాడ్ నారాయణ స్కూల్ లో శనివారం వనస్థలిపురం జోన్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఉపన్యాసాలు ఇచ్చారు. విజేతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు బహూకరించారు. అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం గోపాల్ రెడ్డి పేజీఎం రవీందర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.విద్యతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధించాలని,ముఖ్యంగా మంచి వ్యక్తులుగా మారాలని, అందుకు వేదికగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ హెడ్స్ శివరంజని, మహేశ్వరి,మీనా, కోఆర్డినేటర్స్ మనోహర్,వాణి,స్వప్న, స్టాఫ్ స్కిల్స్ డిపార్ట్మెంట్ జోజి రెడ్డి, రవితేజ, రాజమోహన్, వనస్థలిపురం జోన్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## విశ్రాంత ఉద్యోగులకోసం ఎమ్మెల్యే వేతనం విరాళం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) : విశ్రాంత ఉద్యోగులకోసం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మొదటి నెల జీతాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెన్షనర్స్ ఉద్యోగుల సంఘానికి తన వేతనాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందాక విశ్రాంత ఉద్యోగులు తనను సన్మానించారని, ఆ సమయంలో వారి కష్టాలను విని మొదటి నెల వేతనాన్ని ఇస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు వేతనాన్ని విరాళంగా అందజేశానన్నారు. ఎమ్మెల్యే తన వేతనాన్ని ఇవ్వడంతో విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సరాపు జగదీశ్వర్, రామారావు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ఆధ్యాత్మికవేత్త సంతు రవిదాస్




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) : గొప్ప ఆధ్యాత్మికవేత్త సంతు రవిదాస్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య అన్నారు. హిందూ ప్రచార ధర్మకర్త, సంతు రవిదాస్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దళిత అభ్యున్నతవాదులువెలుగులోకి వస్తున్నారన్నారు. దళితుల ప్రగతి కేవలం బీజేపీతోనే సాధ్యమని, ఇందులో భాగంగానే ఏబీసీడీ వర్గీకరణకు మోడీ సర్కార్ పచ్చ జెండా ఊపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకనోళ్ల వెంకటేష్, వంశీకృష్ణ, అంతిగారి నరేష్, ఎంకనోళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు

★పర్యవేక్షించిన ఎంపీపీ మంద జ్యోతి పాండు



కందుకూరు ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): మండల పరిధిలోని నిషిత ఇంజనీరింగ్ కళాశాల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు చికిత్స నిర్వహించారు. శుక్రవారం ఎంపీపీ జ్యోతి ఆకస్మిక తనిఖీ నిర్వహించడంతో విద్యార్థులకు గజ్జి, తామర వంటి అంటు వ్యాధులతో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని మీడియా ద్వారా ప్రకటించారు. దానికి అధికారులు స్పందించి శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు చికిత్సను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పై అధికారులకు వరకు తీసుకెళ్తామని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణం, మండల వైద్యాధికారి రాధిక, ఉపాధ్యాయులు, నర్సులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**● జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి ● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభిమాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం**



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24): మండల పరిధిలో శనివారం అభివృద్ధిలో భాగంగా జుంటుపల్లి ప్రాజెక్టు ఆధునీకరణ కోసం రూ 60 లక్షలు,జుంటుపల్లి గ్రామంలో రూ,10 లక్షలతో సీసీ రోడ్డు తాండూరు ఎమ్మెల్యే బూయ్యాని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి 10 కోట్లు మంజూరు చేశారు. చెన్నారం పగిడిపల్లి మీదుగా నాగారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పక్క నియోజవర్గం వరకు బీటీ రోడ్డు వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. బండమీదిపల్లి నుండి జుంటుపల్లి వరకు రామస్వామి దేవాలయం జాతర వరకు బీటీ రోడ్డు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దేవాలయం అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన కేటాయిస్తాం అన్నారు. గతంలో ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు అన్నారు. కోట్ పల్లి ప్రాజెక్టు మరమ్మతుల కోసం113 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో ఉన్న ప్రాజెక్టుల అభివృద్ధికి అధిక నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. వీటితోపాటు దేవాలయాల అభివృద్ధి కోసం కూడా కృషి చేస్తున్నామన్నారు జుంటుపల్లి రామస్వామి దేవాలయం అభివృద్ధికి పది కోట్లు తాండూరు భద్రేశ్వర దేవాలయం అభివృద్ధికి 10 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టుల అభివృద్ధికి రైతులు సహకరించాలని ఆయన జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో అలయ ప్రధాన అర్చకులు వాదిరాజు జ్యోషి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలవాలని తన కాంగ్రెస్ అభిమాని 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకునా, జుంటుపల్లి గ్రామనికి చెందిన నల్లనిగి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవాలయం మాజీ చేర్మెన్ రాఘవేంద్రరావు, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు భీమయ్య, జుంటుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ ర్యాలపేట ఎల్లప్ప,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆశలప్ప, రవి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.





# మిట్టకోడూర్‌లో వైభవంగా మాణిక్ ప్రభు వార్షికోత్సవాలు



**ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి ఊరేగింపు**

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): పరిగి మండల పరిధిలోని మిట్టకోడూర్‌లో శ్రీ శ్రీ శ్రీ సద్గురు మాణిక్ ప్రభు వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. అందులో భాగంగా పుర వీధుల్లో భజనలు, కీర్తనలతో ఊరేగింపు కొనసాగింది. అడుగడుగున ఉట్టీ కొట్టే కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గంగాస్నానం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రామాయణం, మునిరంగ స్వామి వీధి నాటకాలు ప్రేక్షకుల ను అలరించాయి.



# కిడ్నీ రోగికి దాతల ఆపన్నహస్తం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 24):రెండు కిడ్నీలు ఫేయిల్ అయి వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకుంటన్న నిరుపేద జర్నలిస్టుకు సంజయ్ కుమార్ కు దాతలు ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరం ఎంతైన ఉందని పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన చిన్నపాక సంజయ్ కుమార్ గత కొన్ని రోజులుగా రెండు కిడ్నీ పాడవడంతో ఘట్కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటన్నారు. అసలే నిరుపేదరికం అందులో కిడ్నీ ఫేయిల్ కావడంతో కుటుంబ ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాత మీసాల రాజేష్ కుమార్ శనివారం 25000 ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు రాజేష్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇలాంటి జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రతి నెల మందుల ఖర్చులకు 20 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దయానియ స్థితిలో ఉన్న జర్నలిస్టుకు స్ఫూర్తి ఆర్గనైజేషన్ అండగా నిలిచి దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. సంజయ్ కుమారుకు దాతలు ఆర్థిక సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. అనంతరం స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ నిరుపేద జర్నలిస్టు సంజయ్ కుమార్ కు అండగా నిలవాలని కోరిన వెంటనే స్పందించి 25000 ఆర్థి సహకారం అందించడం హర్షనీయమని, దాతలు ముందుకు వచ్చి సంజయ్ కుమార్ కు అండగా నిలవాలని కోరారు. అనంతరం స్ఫూర్తి ఆర్గనైజేషన్ వినతి మేరకు సన్ రైస్ ట్రస్ట్ సభ్యులు సంజయ్ కుమారును పరామర్శించి, తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశరాము, తదితరులు పాల్గొన్నారు.

## కోటి ఆరు లక్షలతో అభివృద్ధి పనులు : చైర్మన్ చంద్రా రెడ్డి



**రాంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ చంద్రా రెడ్డి.**

కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపల్ అభివృదే ధ్యేయంగా తన పరిపాలన తీరు ఉంటుందని చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపల్ పరిదిలో రూ. 106.50 లక్షల మున్సిపల్ నిధులతో వివిద అభివృద్ధి పనులకు చైర్మన్ చంద్రా రెడ్డి శనివారం శంకుస్థాపనలు చేశారు.

1. పట్టణ ప్రగతిలో భాగంగా అంగన్వాడీ భవనం రాంపల్లిలో 21లక్షల 50వేల నిధులు.
2. పట్టణ ప్రగతిలో భాగంగా అదనపు తరగతి గదులు రాంపల్లిలో 31 లక్షల 50వేల నిధులు.
3. పట్టణ ప్రగతిలో భాగంగా అంగన్వాడీ భవనం రాజ్ సుఖ్ నగర్ ( వార్డ్ నెం.16) 21లక్ష 50 వేల నిధులు.
4. సి సి రోడ్డు టీచర్స్ కాలనీ & వేంకటేశ్వర కాలనీ ( వార్డ్ నెం. 11 & 12) 32లక్షలు 15వ ఆర్థిక సంఘం నుండి పనులు ప్రారంభమైనాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు సరిత చింతల అలియాస్ సాజిదా బేగం రమేష్, ఎలిజాల నాగేష్ గౌడ్, గోక కళావతి యాదగిరి, ర్యాల ప్రియాంక అనిల్, మోకు రేణుకా జగన్మోహన్ రెడ్డి, బదనాపురం శ్రీనివాస్,డి ఇ ఇ సుధర్శనం రఘు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నపిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్‌ని పట్టుకున్న ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్ పోలిసులు

కీసర,మేజర్ న్యూస్: ముఠాగా ఏర్పడి చిన్నారులను అపహరిస్తున్న గ్యాంగ్ కు మల్కాజిగిరి ఎస్వోటి పోలీసులు కళ్లెం వేస్తున్నారు. ముఠాపై ప్రత్యేక నిఘాలో ఉన్న ఎస్వోటి పోలీస్ బృందం శిశు సంక్షేమ శాఖ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ చౌరస్తా దగ్గర 4 నెలల మగ శిశువుని ప్రసన్న, లక్ష్మి అను మహిళలు చిన్న పిల్లలను అమ్మే గ్యాంగ్ కు సంబంధించిన సనా మరియు ఎఫ్సిబా అను మహిళల ద్వారా సంతానం లేని వారికి విక్రయిస్తున్నారని పక్క సమాచారంతో మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం ఆ ముఠాను కీసర పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడంతో సిఐ వెంకటయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన కమిషనర్ వెంకట గోపాల్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) :తుంకుంట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట గోపాల్‌ను చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డిలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సురేష్, నర్సింగ్ రావు, హరిబాబు, పూజభరత్ సింగ్,బీఆరెస్ సీనియర్ నాయకుడు పన్నాల వీరారెడ్డి పాల్గొన్నారు.

## బీజేపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప



పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): భారతీయ జనతా పార్టీ ఓ బీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పరిగి నియోజక వర్గం గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామానికి చెందిన వెన్న ఈశ్వరప్ప ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కేంద్ర,రాష్ట్ర కమిటీలకు ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఓ బి సి కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తామని పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల శ్రమిస్తానని పేర్కొన్నారు.

# 29లోపు సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః ప్రభుత్వ నిర్దేశించిన గడువు ఈనెల 29 లోగా సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయనట్లయితే రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో సిఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లర్ల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఖరీఫ్, రబీ 2022-23 సంవత్సరానికి సంబంధించి రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేసి నెలాఖరులోగా నిర్దేశిత కోటాను భారత ఆహార సంస్థకు చేరవేయాలని మిల్లర్లకు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సీఎంఆర్ కేటాయింపుల్లో నెలలు గడుస్తున్న మిల్లర్లు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, మిల్లర్ల అలసత్వాన్ని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. సిఎంఆర్ కేటాయింపులపై మిల్లర్లతో ఆయన కూల కూలంకుశంగా చర్చించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల మేనేజర్ సుగుణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్త, పూరసరఫరాల డిప్యూటీ తాసిల్దారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# మల్లు సేవలను పార్టీ అధిష్టానంమరవద్దు

## రాష్ట్ర పీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వస్పుల జంగయ్య

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24 )నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో మల్లు రవి చేసిన సేవలను మరవద్దని పిలిస్తే పలికే పేరున్న డాక్టర్ మల్లు రవి కె ఎంపీ టికెట్ కేటాయించాలని రాష్ట్ర పిసిసి ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వస్పుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కోరారు. శనివారం . పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గత కొన్నేళ్లుగా నమ్మకంగా పనిచేస్తూ ఎన్నో పోరాటాలు చేసిన డాక్టర్ మల్లు రవికి అధిష్టానం ఎంపీ టికెట్ కేటాయించేందుకు ఆలోచించాలన్నారు. గత ఎన్నికల్లో పార్టీ కోసం నిస్వార్ధంగా పని చేస్తూ సీనియర్ నాయకులుగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీలో ఏ సమస్య ఉన్న పెద్దన్న పాత్ర పోషిస్తుఅందరిని పార్టీలో సమన్వయ పరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉన్న నాయకుడు మల్లు రవి అని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానంత్వరగా మల్లు రవి పేరును ప్రకటించి విస్తృఎతంగా పర్యటించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఎఐసిసి నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో రెండు అమలు చేశామని మరో రెండు ఈనెల 27న అమలు చేయబోతున్నారన్నారు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. 2004 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రత్నంకు కేటాయించిన ఆయన సాధరంగా ఆహ్వానించారన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన మంద జగన్నాథంకు ఇదే టికెట్ కేటాయిస్తే ఆయన గెలుపుకు ఎంతగానో కృఎషి చేశారన్నారు 2014లో కూడా మల్లు రవి కాదని నంది ఎల్లయ్యకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే గెలిపించుకున్నారన్నారు. 2019లో



కూడా పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే పార్టీ ఉనికి లేకున్నా ఓడిపోయిన .పార్టీ కోసం .ప్రజల కోసం .సేవ చేస్తూనే ఉన్నారన్నారు ఈ పార్లమెంట్ నుంచి గత 30 సంవత్సరాలుగా ఎంపీ పదవి అంటే మల్లు రవి అన్నట్లుగా ఉన్నారన్నారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపుకు ఎంతగానో దోహదపడ్డారన్నారు. జడ్చర్లఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన మల్లు రవి.పస్త్రుతం నాగర్ కర్నూల్ఎంపీ టికెట్ ను అధిష్టానం కేటాయించాలని కోరారు ఈ ప్రాంతంలో మంచి వ్యక్తిగా పిలిస్తే పలికే మల్లు రవిగా పేరుపొందిన ఆయనకే టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్టానం సర్వేలు నిర్వహించుకుని త్వరగా మల్లు రవి కి టికెట్ కేటాయించాలని వారు కోరారు . సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానయ్య .కాలె మల్లయ్య .జంతుక యాదయ్య కొప్పు రాఘవేందర్ .రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ నాయకులు నేనావత్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ప్రసాద్ బావోజి .తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక, కలప తరలిస్తున్న ట్రాక్టర్, డీసీఎం పట్టివేత



అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని లగచర్ల గ్రామానికి చెందిన పట్లవత్ విజయ్ శుక్రవారం అర్ధరాత్రి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రంలోని లక్ష్మీ ప్యూయల్స్ దగ్గర అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న టీఎస్ 12 యుసి 8278 నెంబర్ గల డీసీఎంను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై డ్రైవర్ ఎండీ.నసీర్‌ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పట్టుబడిన అక్రమ కలప డీసీఎంను చూయిస్తున్న పోలీసు

# జడ్పి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

- అధికారులకు సునీతారెడ్డి ఆదేశం



మ్యాప్‌ను పరిశీలిస్తున్న జెడ్పి చైర్‌పర్సన్ సునితారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః జిల్లా పరిషత్ నూతన భవన నిర్మాణపనులను జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి శనివారం పరిశీలించారు. అంతకు ముందు జడ్పి కార్యాలయంలో ఇంజనీర్లతో సమావేశమై నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తయినట్లు ఈఈ ఉమేష్ చైర్ పర్సన్ కు వివరించారు. గ్రౌండ్ ఫ్లోర్ పనులు మరో పది రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. అంతకు ముందు జడ్పి నూతన భవనం ప్లానింగ్ నమూనాను సునీతారెడ్డి రిలీజ్ చేశారు. కార్యక్రమంలో సీఈఓ సుధీర్ ఉన్నారు.

# నేటి బాలలే.. రేపటి శాస్త్రవేత్తలు

## - ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24) : సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల పట్ల చిన్న నాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని న్యూ లిటిల్ స్కాలర్స్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధి కి పాటుపడేలా కష్టపడాలన్నారు. విద్యావకాశాలు, వసతులు ఎలా ఉన్నా గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టి చాలా కష్టపడి చదువుకొని మిస్సైల్ మ్యాన్‌గా ఎదిగి, ఆ తర్వాత ఈ దేశానికి రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మనందరికీ స్పూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మెన్ సుష్మా మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీలత సురేష్‌గౌడ్, సాగర్‌గౌడ్, ఎంఈఓ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఈ నెల 26న ఇంటర్వ్యూలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 24)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో మెడికల్ ఆఫీసర్స్ పోస్టులను కాంట్రాక్ట్ పద్దతి పై వాక్ - ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీకి అర్హత కల్గిన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. జిల్లాలోని బస్తీదవాఖానలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కి ఈ ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్.హెచ్.ఎం పథకం కింద ఈ పోస్టులను భర్తీ చేస్తున్నట్టు వెల్లడిస్తూ, మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఎం.బి.బి.ఎస్ ఉతీర్నులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ చేసుకున్న వారు అర్హులన్నారు. జిల్లా లో 11 పోస్టులు ఖాళీ లున్నాయి.ఇందుకు 18 నుండి 44 ఏళ్ల వయసు కల్గిన వాళ్ళు ఇంటర్వ్యూ లకు హాజర్ కావచ్చు. ఇందులో నాన్ క్రేమిలేయర్ కు చెందిన ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఎడబ్ల్యూసీస్ - 5 యేళ్లు, నాన్ క్రిమిలేయర్ కు చెందిన ఎక్సు సర్వీస్ మెన్, మహిళలు, ఎస్సీ, ఎస్టీ,బీసీ 5 యేళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్, వుమెన్, ఓసీ, బి.సి, ( నాట్ బిలాంగ్స్ టు నాన్ క్రిమిలేయర్ కు 3 యేళ్లు, సదరం సర్టిఫికెట్స్ ఉన్న ఫిజికల్లీ చాలెంజెడ్ కు 10 ఏళ్లు మినహాయింపు ఉంటుంది. అభ్యర్ధులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలను ఒక ఫోటోతో జత చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఈనెల 26, మధ్యాహ్నం 2.30 గంటలకు వాక్-ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావాలని పత్రికా ప్రకటనలో కోరారు. దరఖాస్తు ఫారం ఇతర సమచారం కోసం https://medchal-malkajgiri.telangana.gov.in.లో పొందవచ్చు.